ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

బుధవారం 14, జూన్ 2023

సబ్ ఎడిటర్లు కావలెను

ఇయ్యాల్టి న్యూస్..

ఈ పేపర్ డెయిలీ 8 PMలో పనిచేసేందుకు సబ్ ఎడిటర్లు కావలెను. మీడియా సంస్థల్లో, న్యూస్ వెబ్‌సైట్లలో సబ్ ఎడిటర్లుగా పనిచేసిన అనుభవం ఉండాలి. లోకల్, నేషనల్, ఇంటర్ నేషనల్ అంశాలపై పట్టు కలిగి ఉండాలి. ఆసక్తిగల అర్హులైన అభ్యర్థులు ఈ మెయిల్ ramannews9@gmail.comలో గానీ సెల్ నెంబర్ 99491 52838లో గానీ, పూర్తి వివరాలతో కూడిన బయోడేటాలను పంపించగలరు...

ఇట్లు..
మీ ట్రిబుల్ ఆర్ మీడియా

తెలంగాణలో గర్భిణీలకు గుడ్ న్యూస్.. న్యూట్రిషన్ కిట్లను ప్రారంభించిన సీఎం కేసీఆర్

2

బీఆర్ఎస్ ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేలపై ఐటీ దాడులు..

2



తెలంగాణకు ఐదు అంతర్జాతీయ అవార్డులు..

2

వైద్యారోగ్య దినోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

డాక్టర్ దీప్తి పటేల్ కు ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

దేశంలోనే అగ్రగామిగా

తెలంగాణ వైద్య రంగం

దవాఖానాలు ఏర్పాటు చేశామన్నారు. ఇందులో మరో రెండు బస్తీ దవాఖానలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో వైద్యం ఖరీదైన వ్యవహారమన్నారు. పేదలు ఆర్థికంగా భరించలేమని, రాష్ట్ర ప్రభుత్వం దవాఖానాలను విస్తరించి.. అత్యాధునిక పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చి పేదలకు వైద్య సహాయం అందజేస్తుందన్నారు. నిమ్స్ ఆసుపత్రిలో ఇప్పటికే 2వేల పడకల కెపాసిటీ ఉండగా.. మరో 2వేల పడకలను పెంచేందుకు సీఎం కేసీఆర్ ఇయ్యాల శంకుస్థాపన చేశారన్నారు. వైద్య ఆరోగ్య రంగానికి ఇంత పెద్ద ఎత్తున నిధుల కేటాయింపు దేశంలో మరే రాష్ట్రంలో లేదన్నారు. ఇటీవల నీతి ఆయోగ్ విడుదల చేసిన హెల్త్ ఇండెక్స్ లో ఓవరాల్ ర్యాంకింగ్స్ లో తెలంగాణ 3వ స్థానం, పురోగతిలో మొదటి స్థానం, వ్యాక్సినేషన్, ప్రసవాల పురోగతిలో టాప్‌లో తెలంగాణ నిలిచిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాల ఇవ్వనప్పటికీ ఆరోగ్య తెలంగాణలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని జిల్లాలకు మెడికల్ కళాశాలలు మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, వైద్యులు, అంగన్వాడీలు, ఆశావర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంబర్‌పేటలో వైద్యారోగ్య దినోత్సవంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 14: తెలంగాణ వైద్య రంగం దేశంలోనే అగ్రగామిగా నిలుస్తుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణ దిశగా తీసుకెళ్లేందుకు సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఇయ్యాల తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అంబర్ పేట క్రౌన్ ఫంక్షన్ హాల్లో వైద్యారోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్‌తో కలసి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే..ఉత్తమ వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్లు, సిబ్బందిని సన్మానించారు. .గర్భిణులకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్స్, ఎన్‌సీడీకిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రం సాధించిన ప్రగతి, వాటి ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకు దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ దవాఖానాల్లో కార్పొరేట్ వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. అంబర్ పేట నియోజకవర్గంలోని అన్ని సర్కార్ దవాఖానల్లో మౌలిక వసతుల కల్పనతో రూపు రేఖలు మార్చామని తెలిపారు. నియోజకవర్గంలో ఏడు బస్తీ

హాజరైన ప్రజలు

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 14: నిమ్స్ దవాఖానలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఇయ్యాల నూతనంగా 2 వేల పడకల భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి అంబర్ పేట నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లి పాల్గొన్నారు. ఇందులో మేయర్ గద్వాల విజయలక్ష్మితో కలసి కార్పొరేటర్లు దూసరి లావణ్యగౌడ్, విజయ్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ కె.పద్మావతి డీపీ రెడ్డి, దూసరి శ్రీనివాస్ గౌడ్, ఎక్కాల కన్నా తదితరులు ఫోటో దిగారు.

మున్సిపల్ దవాఖానలో న్యూట్రేషన్ కిట్లు అందజేస్తున్న కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

రాష్ట్రంలో పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు

- కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 14: రాష్ట్రంలో పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు అందుతున్నాయని కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్య ఉత్సవాన్ని అంబర్ పేట డివిజన్ మున్సిపల్ సర్కార్ దవాఖానలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని బాలింతలకు కేసీర్ న్యూట్రేషన్ కిట్స్ అందజేశారు..

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా సీఎం కేసీఆర్ న్యూట్రేషన్ కిట్ల తో పాటు ఈ రోజు నిమ్స్ దవాఖానలో నూతనంగా 2వేల పడకల ఆస్పత్రి ప్రారంభోత్సవం చేశారని తెలిపారు. అంబర్ పేట పటేల్ నగర్ లో త్వరలోనే బస్తీ దావాఖాన ప్రారంభం చేస్తామన్నారు. వైద్య రంగంలో సీఎం కేసీఆర్ విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలను తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ గురు ప్రసాద్, ఏఎంహెచ్ వో జ్యోతి బాయ్, వైద్యులు బీఆర్ఎస్ నాయకులు లవంగు ఆంజనేయులు, మల్లేశ్ యాదవ్, రంగు సతీష్ గౌడ్, మహేష్ ముదిరాజ్, షేక్ రఫీక్, సూరజ్ ముదిరాజ్, అన్వేష్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

డీడీ కాలనీలో బీటీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

డీడీ కాలనీలో రూ.58 లక్షలతో బీటీ రోడ్డు...

పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 14: బాగ్ అంబర్ పేట డివిజన్ డీడీ కాలనీలో రూ.58 లక్షల రూపాయల అంచనా వ్యయంతో కొత్తగా ఏర్నాటు చేస్తున్న బీటి రోడ్డు పనులను ఇయ్యాల స్థానిక కార్పొరేటర్ బి.పద్మావెంకట్ రెడ్డి కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో, మంత్రి కేటీఆర్ సహకారంతో అంబర్ పేట నియోజకవర్గం వ్యాప్తంగా మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నాడు సర్కార్ దవాఖాన అంటే దైన్యం..
నేడు ఒక ధైర్యం.. మంత్రి కేటీఆర్ ట్వీట్



ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 14: సమైక్య రాష్ట్రంలో ప్రజారోగ్యం అంటే గాలిలో దీపంలా ఉండేదని.. స్వరాష్ట్రంలో ప్రభుత్వ వైద్యరంగం కొత్త రూపం దాల్చిందని మంత్రి కేటీఆర్ అన్నారు. నాడు సర్కార్ దవాఖానా అంటే దైన్యం.. నేడు ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్తే ఒక ధైర్యమని చెప్పారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రంలో వైద్యరంగంలో సంతరించుకున్న మార్పులపై కేటీఆర్ సుదీర్ఘ ట్వీట్ ద్వారా వివరించారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

తెలంగాణలో గర్భిణీలకు గుడ్ న్యూస్..
న్యూట్రిషన్ కిట్లను ప్రారంభించిన సీఎం కేసీఆర్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 14: మహిళ, శిశు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. గర్భిణీ మహిళలలో రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించేందుకు 'కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను' ప్రవేశపెట్టింది. నిజానికి ఈ పథకం ఇప్పటికే తెలంగాణలో 9 జిల్లాల్లో ప్రారంభంకాగా తాజాగా రాష్ట్రమంతా అమలు చేస్తూ ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. తాజాగా హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్‌లో నిమ్స్ దశాబ్ది బ్లాక్ నిర్మాణానికి సీఎం కేసీఆర్ భూమిపూజ చేసిన సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. ఆరుగురు గర్భిణులకు ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా న్యూట్రిషన్ కిట్లను అందించారు. గర్భిణుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తీసుకొచ్చిన ఈ కిట్లను తొలుత ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, కుమ్రంభీం ఆసిఫాబాద్, ములుగు, నాగర్ కర్నూల్, వికారాబాద్ జిల్లాల్లో అందించగా ఇప్పుడు రాష్ట్రమంతా అమలు చేస్తామని తెలిపారు. ఇక ఈ కిట్ విలువ రూ. 2 వేలుగా ఉంటుంది. ఈ కిట్స్‌లో న్యూట్రిషన్ మిక్స్‌డ్ పౌడర్ (హార్లిక్స్) 2 బాటిళ్లు (ఒక్కొక్కటి కిలో చొప్పున), ఖర్జూర ఒక

కిలో.. నెయ్యి 500 గ్రాములు, ఐరన్ సిరప్ 3 బాటిళ్లు, ఆల్బెండజోల్ ట్యాబ్లెట్లతో పాటు ఒక కప్పు ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 6.8 లక్షల మంది గర్భిణులకు న్యూట్రిషన్ కిట్స్ అందించనున్నారు. ఇందు కోసం తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 250 కోట్లు కేటాయించింది. న్యూట్రిషన్ కిట్‌తో పోషకాహార లోపం తగ్గడంతో పాటు, సిజేరియన్లు తగ్గుతాయని, మాతాశిశు మరణాలను నియంత్రించవచ్చని తెలంగాణ ప్రభుత్వం అభిప్రాయపడుతోంది.

మల్కపేట జలాశయాన్ని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తాం
- మంత్రి కేటీఆర్

ఇయ్యాల్టి న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 14: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మల్కపేట జలాశయాన్ని సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పదిహేను రోజుల్లో ప్రారంభిస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు ఇయ్యాల తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రసిద్ధ దేవాలయాల్లో మెరుగైన వసతులు కల్పించాలని, అందుకు టీటీడీ ఆర్థిక సహకారం అందించాలని సీఎం జగన్, టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డిలను అడిగిన వెంటనే సానుకూలంగా స్పందించారని కేటీఆర్ తెలిపారు. ఫలితంగా ఇప్పుడు సిరిసిల్లలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం, ఎల్లారెడ్డిపేటలోని వేణుగోపాల స్వామి ఆలయంలో పునరుద్ధరణ పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. స్వరాష్ట్రం తెలంగాణలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు.

గుడులు, బడులను అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. గంభీరావుపేటలో కేజీ టు పీజీ క్యాంపస్‌ను అభివృద్ధి చేసిన మాదిరే ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ స్కూల్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలోని 26 వేల ప్రభుత్వ పాఠశాలలను మన ఊరు మనబడి కార్యక్రమం కింద అభివృద్ధి చేస్తున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు.

రాబోయే రోజుల్లో కరోనాను మించిన వైరస్లు..
నిమ్స్ 'దశాబ్ది బ్లాక్'కు శంకుస్థాపన చేసిన సీఎం కేసీఆర్..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 14: హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక వైద్య సంస్థ నిమ్స్‌లో

కొత్తగా నిర్మించే దశాబ్ది బ్లాకుకు, విస్తరణ పనులకు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు. ఇయ్యాల జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో పలువురు మంత్రులు, అధికారులు పాల్గొన్నారు. 1571 కోట్ల రూపాయలతో ప్రస్తుతం నిమ్స్ భవనానికి ఆనుకొని ఉన్న 32 ఎకరాల స్థలంలో కొత్త భవనాన్ని నిర్మించనున్నారు. ఇందులో 2000 పడకలు ఉండనున్నాయి. ఈ కొత్త భవనంలో ఔట్ పేషెంట్, ఎమర్జెన్సీ వైద్యం కోసం ప్రత్యేక బ్లాకులు ఏర్పాటు చేయనున్నారు. 32 మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లు, 6 మేజర్ మాడ్యులర్ థియేటర్లు దీనిలో నిర్మించనున్నారు. మొత్తం మూడు బ్లాకులలో నిమ్స్ టవర్ నిర్మించనున్నారు. శంకుస్థాపన అనంతరం సీఎం కేసీఆర్ మాట్లాడుతూ..వైద్యానికి, మానవజీవితానికి ఎడతెగని బంధం ఉన్నట్లు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కరోనాను మించిన వైరస్ వచ్చే అవకాశముందని, వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో వైద్య రంగానికి అత్యధిక ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు వివరించారు. మానవజాతి ఉన్నన్ని రోజులు వైద్య రంగం ఉండాల్సిందే.. 2014లో 2వేల కోట్ల బడ్జెట్ అయితే, 2023లో 12వేల కోట్లు వైద్యశాఖకు కేటాయింపులు జరిపినట్లు సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఆక్సిజన్ కోసం కేంద్రాన్ని అడుక్కోకుండా ఆక్సిజన్ మనమే తయారు చేసుకుంటున్నామన్నారు. వందల పడకల ఆసుపత్రులను.. వేల సంఖ్యకు పెంచుకున్నామన్నారు. రాబోయే రోజుల్లో కరోనాను మించిన వైరస్ లు వస్తాయి.. ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో ఎదురైనా ఎదురుకునేందుకు తెలంగాణ వైద్యశాఖ రెడీగా ఉందంటూ సీఎం స్పష్టంచేశారు. బెస్ట్ ప్లానింగ్ ఆఫ్ సక్సెస్ అనే నినాదం ఉన్నత వైద్యాధికారులు మర్చిపోవద్దంటూ కోరారు డాక్టర్లు పనిచేయడం లేదనే విమర్శ ఉందని.. అది తొలిగిపోయేలా మీ పనితీరు మార్చుకోవాలంటూ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్యేలపై
ఐటీ దాడులు..
ఐటీ అధికారులకు కేంద్ర బలగాల భద్రత..!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 14: బీఆర్ఎస్ నేతలను టార్గెట్ చేస్తూ ఇయ్యాల ఉదయం నుంచి ఐటీ సోదాలు జరుగుతున్నాయి. బీఆర్ఎస్ కు చెందిన మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి నివాసాలు, కార్యాలయాల్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మొత్తం 50 ఐటీ బృందాలు ఈ సోదాల్లో పాల్గొంటున్నాయి. కొండాపూర్ లోని లుంబిని ఎస్ఎల్ఎన్ స్ప్రింగ్స్ విల్లాస్ లోని కొత్త ప్రభాకర్ రెడ్డి నివాసంలో తెల్లవారుజాము నుంచే సోదాలు జరుగుతున్నాయి. ఆయన కార్యాలయాలపై కూడా ఏక కాలంలో దాడులు జరుగుతున్నాయి. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 36లోని మర్రి జనార్దన్ రెడ్డి ఇంటికి వెళ్లిన ఐటీ అధికారులు సోదాలను నిర్వహిస్తున్నారు. బీఆర్ఎస్ నేతలతో పాటు నగరంలోని వివిధ రియలెస్టేట్ సంస్థల కార్యాలయాలు, షాపింగ్ మాల్స్ లో కూడా రెయిడ్స్ జరుగుతున్నాయి. కేంద్ర బలగాల భద్రత మధ్య ఐటీ దాడులు జరుగుతున్నాయి. మరోవైపు బీఆర్ఎస్ నేతలపై ఐటీ దాడులు కొనసాగుతున్న నేపథ్యంలో... సోదాలు జరుగుతున్న ప్రాంతాలు, హైదరాబాద్‌లోని ఐటీ కార్యాలయం వద్ద ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో భారీ భద్రతను ఏర్పాటు చేశారు.

తెలంగాణకు ఐదు అంతర్జాతీయ అవార్డులు..
సచివాలయం, యాదాద్రి ఆలయానికి దక్కిన గుర్తింపు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 14: తెలంగాణను ఐదు అంతర్జాతీయ అవార్డులు వరించాయి. రాష్ట్రంలోని ఐదు నిర్మాణాలకు లండన్‌లోని గ్రీన్ ఆర్గనైజేషన్ అందిస్తున్న గ్రీన్ యాపిల్ అవార్డులు దక్కాయి. సచివాలయం, యాదాద్రి ఆలయం, మొజంజాహీ మార్కెట్, దుర్గం చెరువు, కమాండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణాలకు ఈ అరుదైన గౌరవం లభించింది. భారత్‌కు గ్రీన్ యాపిల్ అవార్డులు రావడం ఇదే ప్రప్రథమమని ఈ సందర్భంగా గ్రీన్ ఆర్గనైజేషన్ వెల్లడించింది. బ్యూటిఫుల్ వర్క్‌స్పేస్ బిల్డింగ్ కేటగిరీలో తెలంగాణ సచివాలయానికి, హెరిటేజ్ కేటగిరీలో మొజంజాహీ మార్కెట్‌కు, యూనిక్ డిజైన్ కేటగిరీలో దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జికి, స్పెషల్ ఆఫీస్ కేటగిరీలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు, అద్భుతమైన మతపరమైన నిర్మాణాల విభాగంలో యాదాద్రి ఆలయానికి గ్రీన్ యాపిల్ అవార్డులు వచ్చాయి. మే 16న లండన్‌లో జరగనున్న అవార్డుల ప్రదానోత్సవంలో స్పెషల్ సీఎస్ అరవింద్ కుమార్ ఈ అవార్డులను అందుకోనున్నారు. కాగా, తెలంగాణకు ఐదు అంతర్జాతీయ అవార్డులు రావడం పట్ల సీఎం కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు.

కేసీఆర్‌ను చెట్టుకు ఉరేసి చంపినా
పాపం లేదు : రేవంత్ రెడ్డి

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 14:

ధరణి పోర్టల్ పై పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ధరణి వల్ల దోపిడీ జరిగిందని.. సీఎం కేసీఆర్ ను అసెంబ్లీ ప్రాంగణంలోని చెట్టుకు ఉరేసి చంపినా పాపం లేదంటూ విరుచుకుపడ్డారాయన. 2023, జూన్ 14వ తేదీన హైదరాబాద్ గాంధీభవన్ లో మాట్లాడుతూ ఈ విధంగా వ్యాఖ్యలు చేశారు రేవంత్ రెడ్డి. తెలంగాణ రైతులందరూ కేసీఆర్, కేటీఆర్ లను చెట్టుకు కట్టేసి.. రాళ్లతో కొట్టినా తప్పు లేదంటూ తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి మాటలు అనటానికి తాము ఏ మాత్రం

భయపడటం లేదన్నారు రేవంత్ రెడ్డి.

ధరణి పోర్టల్ తెలంగాణ ప్రజలకు జీవన్మరణ సమస్య గా మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. ధరణి పోర్టల్ వెనకాల దొరలు, రాజులు ఉన్నారని, కేసీఆర్ దోపిడీ, దొంగతనానికి అడ్డు అదుపులేకుండా పోయిందని ఆరోపించారు. కేసీఆర్ ధరణి దోపిడీ చూస్తే.. అసెంబ్లీ ప్రాంగణంలోని చెట్టుకు ఉరేసి చంపినా పాపం లేదని వ్యాఖ్యానించారు. గల్ఫ్ దేశాల్లో కట్టేసి కొట్టినట్లు కేసీఆర్ ను చేసినా తప్పులేదన్నారు. ధరణి వెనకాల దోపిడీని ప్రజలకు వివరిస్తామన్నారు. 75ఏండ్ల స్వతంత్ర్య దేశంలో ఎప్పుడూ ఇంత దోపిడీ జరగలేదన్నారు రేవంత్ రెడ్డి.

తెలంగాణవాసులకు గుడ్‌న్యూస్..
మరో వందేభారత్ ట్రైన్..
- కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ట్వీట్...

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 14: తెలంగాణలో వందేభారత్ రైలుకు విశేష ఆదరణ వస్తోంది. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రజలకు త్వరలో మరో గుడ్ న్యూస్ వినిపించనుంది. ఇప్పటికే తెలంగాణలో రెండు వందేభారత్ ట్రైన్లు పరుగులు పెడుతుండగా.. మరో వందేభారత్ ట్రైన్ పరుగులు పెట్టేందుకు సిద్ధమవుతోంది. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్టణం, తిరుపతి రూట్లలో రెండు వందేభారత్ రైళ్లు నడిపిస్తున్న రైల్వే శాఖ.. తర్వలో మూడో వందేభారత్ రైలు నడపించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. కొత్తగా నడిపించే వందేభారత్ రైలు.. సికింద్రాబాద్-నాగ్‌పూర్ మధ్య నడపించనున్నట్టు సమాచారం. అయితే.. ఈ మార్గంలో అధికారులు ఇప్పటికే ట్రయల్ రన్ కూడా నిర్వహించినట్టు తెలుస్తోంది. కాగా.. ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఒకవేళ ఈ వందేభారత్ రైలు అందుబాటులోకి వస్తే.. సికింద్రబాద్ నుంచి నాగర్‌పూర్‌కు కేవలం ఆరున్నర గంటల్లో చేరుకునే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉంటే.. సికింద్రాబాద్-తిరుపతి మధ్య నడిచే వందేభారత్‌కు మంచి రెస్పాన్స్ వస్తుండటంతో.. ఆ రూట్‌లో ప్రయాణించేవారికి ఇప్పటికే గుడ్ న్యూస్ అందింది. ఇప్పటివరకు కేవలం 8 బోగిలతో మాత్రమే ప్రయాణించిన వందేభారత్.. త్వరలోనే 16 బోగీలతో పరుగులు పెట్టనుంది. ఈ విషయాన్ని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. వందేభారత్ రైలులో కోచ్‌ల సంఖ్యను పెంచడానికి రైల్వే శాఖ నుంచి ఇప్పటికే గ్రీన్‌సిగ్నల్ కూడా వచ్చింది.

పవన్‌కి ప్రాణ హాని..
పాల్ సంచలన కామెంట్లు..

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 14: వారాహి యాత్రలో తానే సీఎం అని పవన్ ప్రకటించుకోవాలని సలహా ఇచ్చారు కేఏపాల్. అలా ప్రకటించకపోతే ఆ



యాత్రను ఎవరూ లెక్కచేయరని అన్నారు. కేఏ పాల్ విమర్శలు, వెటకారాలు, అప్పుడప్పుడు తమ్ముడూ అంటూ పవన్ పై చూపించే వల్లమాలిన ప్రేమ.. అందరికీ తెలిసినవే. అయితే ఇప్పుడాయన ఏకంగా పవన్ కి ప్రాణ హాని ఉందని తేల్చేశారు. అది కూడా చంద్రబాబు వల్లేనని అంటున్నారు పాల్. వచ్చే ఎన్నికల్లో సింపతీ ఓట్లకోసం పవన్ కి చంద్రబాబు ప్రాణహాని తలపెట్టవచ్చని, వేరే వాళ్లతో పవన్ ని చంపించేసి.. ఆ నెపం జగన్ పై నెట్టేసి ఓట్లు కొల్లగొట్టాలనుకోవచ్చని చెప్పారు. ఆ వ్యూహంలో చిక్కుకోవద్దని, చంద్రబాబుకి దూరంగా ఉండాలంటూ హితబోధ చేశారు పాల్.

అజిత్ దోవెల్ అంతర్జాతీయ నిధి..

అమెరికా దౌత్యవేత్త కామెంట్

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 14: జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవెల్ పై భారత్‌లోని అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి ప్రశంసలు కురిపించారు. దోవెల్ ఒక అంతర్జాతీయ నిధి అని కొనియాడారు. 'ఉత్తరాఖండ్‌లోని ఓ గ్రామం నుంచి వచ్చిన అజిత్ దోవెల్ భారత్‌కు ఒక నిధిలా ఎదిగారు. అంతేగాకుండా అంతర్జాతీయ సంపదగానూ మారారు' అని ఎరిక్ వ్యాఖ్యానించారు. అలాగే అమెరికా, భారత్ మధ్య ఉన్న బంధాన్ని చూసి అబ్బురపడ్డారు. 'ఇరు దేశాల మధ్య బలమైన బంధం ఉంది. భారతీయులు అమెరికన్లను, అమెరికన్లు భారతీయులను ప్రేమిస్తారని స్పష్టంగా తెలుస్తోంది' అని అన్నారు. అలాగే డిజిటల్ పేమెంట్స్, ఫైనాన్సియల్ టెక్నాలజీ రంగాల్లో భారత్ అద్భుతమైన పురోగతి సాధిస్తోందన్నారు. ఒక గ్రామంలోని టీవిక్రేత కూడా ప్రభుత్వం నుంచి పొందుతున్న లబ్ధిని నేరుగా తన ఫోన్‌లోనే చూసుకుంటున్నారన్నారు. డిజిటల్ ఇండియా వల్ల ఇది సాధ్యమవుతోందన్నారు.

అంతరిక్షం తోటలో పూసిన తొలిపువ్విది..

నాసా విడుదల చేసిన అద్భుత చిత్రం..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 14: అంతరిక్షంలో జీవనం కోసం మనిషి చేస్తున్నఅనేక పరిశోధనలు కొనసాగుతూనే ఉన్నాయి. అందులో భాగంగా కొన్ని సార్లు కూరగాయలు పండించడం, మొక్కలు పెంచడం కోసం కూడా పరిశోధనలు చేస్తున్నారు శాస్త్రవేత్తలు. ఇటీవలే టమోటాలను అంతరిక్షంలో సాగు చేసిన పరిశోధకులు తాజాగా అంతరిక్షంలో కక్ష్యలో పెరిగిన జిన్నియా అనే పుష్పాన్ని సోషల్ మీడియాలో షేర్ చేశారు పరిశోధకులు. నాసా విడుదల చేసిన ఈ ఫోటో వైరల్‌గా మారింది. ఈ పోస్టు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతుంది. సోషల్ మీడియాలో ఈ చిత్రాన్ని కొన్ని గంటల వ్యవధిలోనే నాలుగు లక్షలకు పైగా లైకులు, షేర్లు, వేలలో కామెంట్లతో దూసుకుపోతోంది.

శాస్త్రవేత్తలు 1970ల నుంచి అంతరిక్షంలో మొక్కలు పెంచడంపై పరిశోధనలు చేస్తున్నారు. కానీ వ్యోమగామి కెజెల్ లిండ్‌గ్రెన్ 2015లో ఒక నిర్దిష్ట ప్రయోగంలో పాల్గొన్నారు. అలాగే, అంతరిక్ష ఉద్యానవనం ప్రదర్శన కోసం కాదని, అంతరిక్షంలో వాతావరణ పరిస్థితుల గురించి అర్థం చేసుకోవడానికి అని నాసాకు చెందిన శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. భూమిపై పండే పంటలు వాతావరణం లో ఎలా పెరుగుతాయో అధ్యయనం చేయడానికి అని చెప్పారు.

వింత శిశువు జననం.. 4 చేతులు, 4 కాళ్లు, 2 గుండెలతో పుట్టిన పసికందు..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 14: బీహార్‌లోని ఛప్రాలో ఓ వింత శిశువు జన్మించింది. 4 చేతులు, 4 కాళ్లు, 2 గుండెలు, 1 తలతో పుట్టిన పసికందు వైద్య ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. సిజేరియన్ ద్వారా జన్మించిన ఆడ శిశువు పుట్టిన కొద్దిసేపటికే మరణించింది. ఈ ఘటన బీహార్ రాష్ట్రంలోని ఛప్రా జిల్లాలో చోటుచేసుకుంది. ఓ ప్రైవేట్ నర్సింగ్‌హోమ్‌లో ఓ వింత పాప పుట్టింది. ఈ అమ్మాయికి నాలుగు చేతులు, నాలుగు కాళ్లు, రెండు గుండెలు ఉన్నాయి. కానీ ఒక్క తల మాత్రమే ఉంది. ఇలాంటి వింత శిశువులు జన్మించటానికి గల కారణం ఏంటని వైద్యులు వివరించారు. నర్సింగ్ హోమ్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. వైద్య పరిభాషలో ఇలాంటి పిల్లలను కంజాయిన్డ్ ట్విన్స్ అంటారని చెప్పారు..

అవిభక్త కవలలు పుట్టడానికి కారణం ఏమిటి..? మహిళ గర్భాశయంలో ఒకే అండం నుంచి ఇద్దరు పిల్లలు ఏర్పడితే కవలలు పుట్టే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. దీని కారణంగా అప్పుడప్పుడు ఇలాంటివి జరుగుతుంటాయని చెప్పారు.. అటువంటి పరిస్థితిలో సియామీ కవలలు ఇలా పుడతారు. దీంతో పాటు గర్భిణీలు కూడా ఇలాంటి బిడ్డకు జన్మనిచ్చే సమయంలో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. నాలుగు చేతులతో పుట్టిన బిడ్డ కేవలం 20 నిమిషాలు మాత్రమే జీవించి, ఆ తరువాత మరణించింది. సిజేరియన్ ద్వారా పాప పుట్టిందని, కేవలం 20 నిమిషాలు మాత్రమే బతికిందని డాక్టర్ చెప్పారు. ఆడపిల్లకు జన్మనిచ్చిన తల్లికి ఇది మొదటి సంతానం. ప్రస్తుతం ఆ మహిళ ఆరోగ్యం ఉందని, పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు తెలిపారు. వారిని త్వరలోనే ఇంటికి పంపిస్తామని చెప్పారు. ఇక ఇలాంటి వింతశిశువు పుట్టిందనే వార్త విని సిబ్బంది, ఇతర రోగులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ చిన్నారిని చూసేందుకు ఆస్పత్రి ముందు జనం పోటెత్తారు.

తెలంగాణలో అమిత్ షా పర్యటన వాయిదా..

ఇయ్యాల్టి న్యూస్, క్రైమ్, జూన్ 14: కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన వాయిదా పడింది. అమిత్ షా పర్యటన వాయిదా పడినట్లు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ అధికారికంగా ప్రకటించారు. బిపర్ జోయ్ తుఫాన్ దృష్ట్యా అమిత్ షా పర్యటన వాయిదా పడినట్లు తెలిపారు. ఖమ్మంలో అమిత్ షా పర్యటన తేదీలను త్వరలోనే వెల్లడిస్తామని బండి సంజయ్ తెలిపారు.

మణిపూర్‌లో మళ్లీ చెలరేగిన హింస.. 9 మంది మృతి

ఇయ్యాల్టి న్యూస్, మణిపూర్. జూన్ 14: జాతుల మధ్య ఘర్షణలతో అట్టుడుకుతున్న మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. ఈ ప్రమాదంలో మరో 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మరెంతో మంది గాయపడ్డారు. ఖమెన్‌లోక్ ప్రాంతంలో గత రాత్రి జరిగిన కాల్పుల్లో వీరంతా మరణించినట్టు

ఆర్మీ వర్గాలు తెలిపాయి. వీరిలో ఓ మహిళ కూడా ఉన్నట్టు తెలుస్తోంది. గాయపడిన వారిని రాజధాని ఇంఫాల్‌లోని ఆసుపత్రికి తరలించారు.మరణించిన వారిలో కొందరి శరీరాలపై కోసిన గాయాలు ఉండగా, మరికొందరి శరీరంలోకి బుల్లెట్లు దూసుకెళ్లాయి. నెలరోజులుగా జరుగుతున్న హింసాత్మక ఘటనలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం చర్యలు తీసుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో కేంద్రరాష్ట్రాల్లోని బీజేపీ ప్రభుత్వాలపై ప్రతిపక్షాలు విరుచుకుపడుతున్నాయి.

సైక్లోన్ బిపర్‌జాయ్.. పాక్‌లో వేలాది మంది తరలింపు..

ఇయ్యాల్టి న్యూస్, వెదర్, జూన్ 14: బిపర్‌జాయ్ తుఫాన్ పాకిస్థాన్‌లోనూ ప్రభావం చూపుతోంది. తీర ప్రాంతం వెంట నివసిస్తున్న వేలాది మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. చిన్న చిన్న దీవుల్లో ఉన్నవారిని కూడా తరలిస్తున్నారు. గురువారం రోజున బిపర్‌జాయ్ తీరం దాటనున్న నేపథ్యంలో పాక్ సర్కార్ అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. థాటా జిల్లాలోని కేతి బందార్ నుంచి గుజరాత్ తీరం మధ్య తుఫాన్ తీరం దాటే ఛాన్సు ఉంది. థాటా, బదిన్, సజావల్, తార్‌పార్కర్, కరాచీ, మిర్పుర్ఖాస్, ఉమర్కోట్, హైదరాబాద్, ఒర్మారా, తాంటో అల్లయార్, తాండో ఖాన్ ప్రాంతాలపై తుఫాన్ ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి.దాదాపు 60 వేల మంది సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు సింధ్ ప్రావిన్సు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీలతో పాటు వేర్వేరు ప్రాంతాల్లో 37 రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేశారు. డిజాస్టర్, మెడికల్ బృందాలు రెడీగా ఉన్నట్లు పాక్ నేవీ తెలిపింది. కరాచీని తుఫాన్ నేరుగా తాకకపోయినా అక్కడ ప్రభావం ఎక్కువగా ఉంటుందని మంత్రి రెహ్మాన్ తెలిపారు.



వరద ముప్పు నివారణకు రూ.2500 కోట్లు..

మరో 6 సిటీలకు: అమిత్‌షా

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ, జూన్ 14: ప్రకృతి విపత్తు వల్ల ఒక్కరు కూడా ప్రాణాలు కోల్పోకుండా ఉండాలన్నదే కేంద్ర ప్రభుత్వ ఉద్దేశమని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. ఇందులో భాగంగా దేశంలో విపత్తు నిర్వహణ కోసం రూ. 8 వేల కోట్లు కేటాయించనున్నట్లు ప్రకటించారు. ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల విపత్తు నిర్వహణ మంత్రులతో జరిగిన సమావేశంలో అమిత్ షా 3 పథకాలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. రాష్ట్రాల్లో అగ్నిమాపక సేవల విస్తరణ, ఆధునీకరణకు రూ.5 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పారు. మెట్రోపాలిటన్ సిటీలైన హైదరాబాద్‌తో పాటు ముంబై, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, అహ్మదాబాద్, పుణెలో వరదల ప్రమాదాన్ని తగ్గించడానికి రూ.2,500 కోట్లు ఇస్తామని తెలిపారు. నేషనల్ ల్యాండ్‌స్లైడ్ రిస్క్ మిటిగేషన్ ప్రాజెక్ట్ కింద 17 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలకు రూ.825 కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు.

దేశంలో విపత్తుల స్వభావం మారిందని, వాటి ఫ్రీక్వెన్సీ, తీవ్రత కూడా పెరిగిందని అమిత్‌షా అన్నారు. అనేక చోట్ల కొత్త విపత్తులు ఎదురవుతున్నాయని, వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

డోనస్క్‌పై రష్యా దాడి.. ముగ్గురు పౌరులు మృతి

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 14: రష్యా దళాలు ఇయ్యాల తెల్లవారుజామున డోనస్క్‌పై అటాక్ చేశాయి. ఆ దాడిలో ముగ్గురు మృతిచెందారు. మరో ముగ్గురు గాయపడినట్లు ఉక్రెయిన్ సైన్యాధికారులు వెల్లడించారు. రాకెట్ దాడిలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు డోనస్క్ మిలిటరీ అధికారి పావ్లో కిరిలెంకో తెలిపారు. డోనస్క్, ఒడిసా నగరాల్లో భారీ నష్టం జరిగిందని, డజన్ల సంఖ్యలో ఇండ్లు ధ్వంసమైనట్లు కిరిలెంకో చెప్పారు. డోనస్క్‌ని టార్గెట్ చేస్తూ రష్యా ఆరు కేహెచ్-22 క్రూయిజ్ మిస్సైళ్లను వదిలినట్లు ఉక్రెయిన్ వెల్లడించింది. మరోవైపు జర్మనీలో నాటో దళాలు ఏరియల్స్ డ్రిల్స్ నిర్వహించాయి. వందల సంఖ్యలో యుద్ధ విమానాలు ఆకాశంలో ఎగిరాయి. రష్యా యుద్ధం ప్రారంభించిన తర్వాత ఇంత భారీ స్థాయిలో నాటో దళాలు ప్రదర్శన ఇవ్వడం ఇదే తొలిసారి. మొత్తం 250 యుద్ధ విమానాలతో ప్రదర్శన నిర్వహించారు. దీంట్లో 190 ఫైటర్ జెట్స్ ఉన్నాయి. పదివేల మంది సైనికులు ఈ విన్యాసాల్లో పాల్గొన్నారు.

ఇయ్యాల రష్యా 20 మిస్సైళ్లు, డ్రోన్లు లాంచ్ చేసిందని, దాంట్లో 12 ఏరియల్ వెహికిల్స్‌ను కూల్చివేసినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం పేర్కొన్నది.

శిరీష హత్య కేసులో బావే హంతకుడు.. మిస్టరీ కేసును ఛేదించిన పోలీసులు

ఇయ్యాల్టి న్యూస్, క్రైమ్, జూన్ 14: వికారాబాద్ జిల్లాలో మిస్టరీగా మారిన శిరీష హత్య కేసును ఎట్టకేలకు పోలీసులు ఛేదించారు. మృతురాలి బావ అనిలే హంతకుడిగా నిర్ధారణకు వచ్చారు. నిందితుడు అనిల్‌తో పాటు అతని స్నేహితుడు రాజును అదుపులోకి తీసుకున్నారు. శిరీష హత్యలో అనిల్‌కు రాజు సహకరించినట్లు పోలీసులు నిర్ధారించారు. నా జీవితం-తెల్ల కాగితం లాంటిది అయితే శిరీష ఇంట్లో నుంచి వెళ్లే ముందు ఆమె బావ అనిల్ చేయి చేసుకున్నాడు. ఆ తర్వాతే శిరీష ఇంట్లో నుంచి వెళ్లిపోవడం..

మరుసటి రోజే అత్యంత దారుణమైన హత్యకు గురైనట్లు గుర్తించడంతో బావ అనిల్ చుట్టూ ఈ కేసు విచారణ కొనసాగింది. అయితే అప్పటికీ ఏమీ తేలలేదు. దాంతో శిరీష మొబైల్.. విచారణలో కీలకంగా మారింది. శిరీష మృతి చెందిన మరుసటి రోజు ఆమె మొబైల్ నుంచి ఫోన్ కాల్ వెళ్లినట్లు గుర్తించిన పోలీసులు సీడీఆర్ ద్వారా కాల్ డేటా తీసుకున్నారు. అప్పటివరకు పాస్‌వర్డ్ తెలియదంటూ బుకాయించిన శిరీష బావ అనిల్ కాల్ డేటా తర్వాత బుక్కయ్యాడు. ఆ తర్వాత కాస్త గట్టిగా విచారించడంతో తానే హత్య చేసినట్లు అంగీకరించాడు.

లండన్‌లో రంగారెడ్డి జిల్లాకు చెందిన యువతి మర్డర్... చంపేసిన బ్రెజిల్ యువకుడు..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 14: బ్రిటన్ రాజధాని లండన్‌లో తెలంగాణ యువతి దారుణ హత్యకు గురైంది. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం బ్రాహ్మణపల్లికి చెందిన యువతి తేజస్విని లండన్‌లో మాస్టర్స్ చదువుతోంది. తన మిత్రులతో కలిసి అక్కడే నివాసం ఉంటోంది.ఈ క్రమంలో బ్రెజిల్‌కు చెందిన యువకుడు ఇద్దరిపై కత్తితో దాడి చేయగా.. తేజస్విని అక్కడికక్కడే మృతి చెందింది. మరో యువతి అఖిలకు తీవ్ర గాయాలయ్యాయి. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.కూతురు మృతిచెందడంతో తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. తేజస్వినికి ఇంట్లో పెళ్లి సంబంధాలు చూస్తున్నారని, ఈ తరుణంలో ఇలాంటి ఘటన చోటుచేసుకోవడం దురదృష్టకరమని బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కడుపులోని శిశువుకు చికిత్స..

అత్యంత అరుదైన ఘనత సాధించిన తొలి భారత సంతత వైద్యుడు

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 14: భారత సంతతికి చెందిన మన్‌దీప్ సింగ్ అనే వైద్యుడు కడుపులో ఉన్న పిండానికి అరుదైన చికిత్స చేసి అందరి దృష్టిని ఆకర్షించారు. ఇలాంటి చికిత్స చేసిన తొలి భారతీయ సంతతి వైద్యుడిగా ఆయన గుర్తింపు దక్కించుకున్నారు. ముంబై మూలాలున్న ప్రముఖ వైద్య నిపుణులు మన్‌దీప్ సింగ్ అబుదాబిలోని ఒక ఆసుపత్రిలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ సమయంలోనే తాజాగా కొలాంబియాకు చెందిన ఓ మహిళ గర్భంలో ఉన్న శిశువుకు వెన్నెముక సమస్య ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. ఈ సమస్యను పరిష్కరించాలంటే అరుదైన శస్త్రచికిత్స చేయించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే అబుదాబిలోని క్లైపస్ నికోలియాడిస్ ఫెటల్ మెడిసిన్, థెరపీ సెంటర్‌ను ఆశ్రయించారు. మన్‌దీప్ సింగ్ ఆధ్వర్యంలోని వైద్యుల బృందం విజయవంతంగా శస్త్రచికిత్సను పూర్తి చేసి సమస్యను పరిష్కరించారు. 24 వారాల గర్భస్థ శిశువుకు ఉన్న వెన్నెముక లోపాన్ని సవరించారు. గర్భంలోని శిశువుకు వచ్చిన సమస్యను స్పైనా బిఫిడాగా పిలుస్తుంటారు. ఇది పుట్టుకతో వచ్చే లోపం. దీనివల్ల పుట్టిన బిడ్డకు శాశ్వత వైకల్యం ఏర్పడుతుంది. అయితే శిశువు భూమిపైకి వచ్చేకంటే ముందే ఈ శస్త్రచికిత్సను చేయాల్సి ఉంటుంది. ఇలాంటి అరుదైన చికిత్స ప్రపంచంలో చాలా అరుదుగా జరుగుతుంటుంది. 19 నుంచి 25 వారాల మధ్యే ఈ సమస్యను పరిష్కరించాల్సి ఉంటుంది. ప్రపంచంలో వెయ్యి మంది జన్మిస్తే వారిలో కేవలం ఒకరికి మాత్రమే ఇలాంటి సమస్య ఉంటుంది.

శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా డాక్టర్ మన్‌దీప్ సింగ్ మాట్లాడుతూ.. గర్భాశయంపై చిన్న కోత పెట్టి ఈ చికిత్సను నిర్వహించారు.

శిశుడు గర్భంలో ఉన్న సమయంలోనే ఈ సమస్యను పరిష్కరించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేము సింథటిక్ ప్యాచ్‌ను ఉపయోగించాము. అమ్మియోటిక్ అనే ద్రవాన్ని కుహరంలోకి పంపించడం ద్వారా శస్త్రచికిత్స అనంతరం గర్భాశయాన్ని తిరిగి మూసివేస్తాము' అని చెప్పుకొచ్చారు. ఇక ప్రస్తుతం తల్లి, శిశువు ఆరోగ్యం నిలకడగా ఉందన్న డాక్టర్.. ఆగస్టులో మహిళ బిడ్డకు జన్మనిస్తుందని చెప్పుకొచ్చారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

బ్లూ డ్రెస్‌లో హాట్ లుక్స్..

పోరగాళ్లుకు సెగలు పుట్టిస్తున్న శివాత్మిక..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 14:
2019లో దొరసాని అనే సినిమా ద్వారా వెండి తెరకు పరిచయమైంది శివాత్మిక. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయిన శివాత్మిక నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఇక పంచతంత్రం, ఆకాశం అనే సినిమాలలో కూడా కీలక పాత్రలో నటించింది. ముఖ్యంగా తమిళంలో కూడా ఆమెకు చాలా మంచి అవకాశాలు వస్తున్నాయి. ఇటీవలే రంగమార్తాండ సినిమాలో నటించి మెప్పించింది. ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో తాజాగా ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలు నెట్టింట వైరల్‌గా మారాయి.

నాజూకైన నడుమందంతో..

మెస్మరైజ్ చేస్తున్న బ్యూటీ 'తాప్సీ'..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 14: అందాల భామ తాప్సీ పన్ను కు తెలుగుతో పాటు హిందీలోనూ మంచి క్రేజ్ ఉన్న విషయం తెలిసిందే.

దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన ఝుమ్మంది నాదం సినిమాతో ప్రేక్షకులకు పరిచయం అయ్యింది ఈ భామ.. ఝుమ్మంది నాదం సినిమాతో హీరోయిన్‌గా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన తాప్సీ.. ఆ తర్వాత సూపర్ హిట్ చిత్రాలలో నటించి మెప్పించింది.సౌత్ నుంచి నార్త్ ఎంట్రీ ఇచ్చి వరుస సక్సెస్‌లో మంచి ఫామ్‌లో ఉంది.

ఇదే తరహాలో సోషల్ మీడియాలో కూడా తనదైన అందంతో కుర్రహృదయాలను ఉర్రుతలూగిస్తుంది.

సౌత్ నుంచి నార్త్ ఎంట్రీ ఇచ్చి వరుస సక్సెస్‌లో మంచి ఫామ్‌లో ఉన్న ఈ భామ సోషల్ మీడియాలో కూడా తనదైన అందంతో కుర్రహృదయాలను ఉర్రుతలూగిస్తుంది.

చూసి ముర్వాలె.....



రంభకే పోటీ .. ట్రెండీ పింక్ డ్రెస్‌లో అందాల డోస్ పెంచేసిన రకుల్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 14: టాలీవుడ్ టాప్ హీరోయిన్ల లిస్ట్ లో తక్కువ టైం లోనే చేరింది అందాల తార రకుల్ ప్రీత్ సింగ్. వరుస సినిమాలు అవకాశాలు దక్కించుకుంది ఈ బ్యూటీ. టాలీవుడ్‌లో దాదాపు అందరు అగ్రహీరోల సరసన ఆడి పాడింది. కెరటం సినిమాతో టాలీవుడ్ లోకి అరంగేట్రం చేసింది. ఈ భామ తాజాగా సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేసింది. ఈ ముద్దుగుమ్మ తాజా ఫొటోస్ చుస్తే వావ్ అనాల్సిందే.

ఒక షాట్ కోసం నీటి అడుగున రెండు నిమిషాలు..

నిజంగా నువ్వు గ్రేట్ రకుల్ ..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 14: సినిమాలో ఒక సీన్ కోసం రకుల్ ప్రీత్ సింగ్ చేసిన పనికి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. వర్క్ పట్ల ఆమెకున్న డెడికేషన్ ను ప్రశంసిస్తూ పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. రకుల్ ప్రీత్ సింగ్ ప్రస్తుతం ఐ లవ్ యూ అనే సినిమా షూటింగ్ లో ఫుల్ బిజీగా ఉంది. ఈ సినిమాలో ఒక సీన్ ను నీటి అడుగున చేయాల్సి వచ్చిందట. ఈ సీన్ కోసం దాదాపు రెండు నిమిషాల ముప్పై సెకన్లపాటు గాలి పీల్చుకోకుండా ఉందట రకుల్. సినిమాలో చాలా కీలక సమయం లో వచ్చే ఈ సీన్ కోసం రకుల్ చాలా ప్రాక్టీస్ చేసిందట. ఊపిరి ఆపడం కోసం కొన్ని యోగాసనాలు కూడా ప్రాక్టీస్ చేసిందట. ఆ సీన్ చేసిన తరువాత చిత్ర యూనిట్ నుండి కూడా ప్రశంసలు దక్కాయట. తాజాగా ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో రిలీజ్ చేయగా అవి కాస్త వైరల్ గా మారాయి. వీటిని చూసిన వారంతా షాక్ అవుతున్నారు.. రకుల్ డేర్ కు ఫిదా అవుతున్నారు. రకుల్ కు వర్క్ పట్ల ఉన్న డెడికేషన్ గురించి చెప్తూ కామెంట్స్ చేస్తున్నారు. రకుల్ నువ్వు నిజంగా గ్రేట్ అంటూ కామెంట్స్ కూడా పెడుతున్నారు.

ఆగమనానికి సిద్ధమైన జానకి మా.. సీతాదేవిని తలపిస్తున్న కృతి సనన్ లేటెస్ట్ ఫొటోస్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 14:
బాలీవుడ్ హీరోయిన్ కృతిసనన్ గురించి కొత్తగా తెలుగు ప్రేక్షకులకు సైతం పరిచయాలు అవసరం లేదు. మహేష్ బాబు హీరోగా నటించిన 'వన్.. నెనొక్కడినే' సినిమాతో వెండి తెర ఎంట్రీ ఇచ్చింది అందాల తార కృతి సనన్.అనంతరం బాలీవుడ్‌లో వరుస సినిమాలతో దూసుకుపోయిందీ బ్యూటీ. తనదైన అందం అభినయంతో అలరిస్తూనే సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉంటూ ఫ్యాన్స్ ను తన అందంతో ఉర్రుతలూగిస్తుంది. లేటెస్ట్ ఫొటోస్ చూస్తే స్టన్ అవ్వాల్సిందే..

బన్నీ జోడీగా శ్రీలీల..
ఆహా కోసం స్పెషల్ మూవీ.. ఫస్ట్ లుక్ రిలీజ్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 14: స్టైలీష్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం పుష్ప 2 చిత్రీకరణలో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ కోసం పాన్ ఇండియా సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా కాకుండా బన్నీ మరో చిత్రంలో నటించడం లేదు. పుష్ప 2 అనంతరం.. డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ఓ మూవీ చేయనున్నట్లు గతంలో అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. ఇక ఇదే కాకుండా.. మరోసారి మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో బన్నీ ఓ మూవీ చేయబోతున్నట్లు టాక్ వినిపిస్తుంది. కానీ ఇప్పటివరకు ఈ విషయంపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే ఇప్పుడు బన్నీ అభిమానులను ఆశ్చర్యపరిచాడు. ఎందుకంటే ఓవైపు వెండితెరపై సత్తా చాటుతోన్న బన్నీ.. ఇప్పుడు ఆహా కోసం డిజిటల్ ఎంట్రీకి సిద్ధమయ్యారు. ప్రముఖ ఓటీటీ తెలుగు మాధ్యమం ఆహాలో బన్నీ ఓ స్పెషల్ మూవీ చేయబోతున్నారు. త్రివిక్రమ్, బన్నీ కాంబోలో రాబోతున్న సినిమా ఏకంగా ఆహా కోసమే అని తెలుస్తోంది. గతంలో త్రివిక్రమ్ దర్శకత్వంలో బన్నీ అంటూ వారిద్దరూ షూటింగ్ సెట్ లో ఉన్న ఫోటోను విడుదల చేసింది. అయితే ఆ ఫోటోపై మాత్రం ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. తాజాగా ఈ ప్రాజెక్ట్ నుంచి మరో క్రేజీ పోస్టర్ రిలీజ్ చేసింది ఆహా. త్రివిక్రమ్, బన్నీ కాంబోలో రాబోతున్న మూవీలో శ్రీలీల కథానాయికగా నటిస్తున్నట్లు అనౌన్స్ చేసింది. తాజాగా ఈరోజు శ్రీలీల పుట్టినరోజు కావడంతో ఈ ప్రాజెక్ట్ నుంచి కొత్త పోస్టర్ రిలీజ్ చేసింది. అందులో అల్లు అర్జున్.. శ్రీలీలను ఎత్తకొని స్టైల్ గా ఫోజు ఇచ్చాడు. దీంతో ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరలవుతుంది. వీళ్లిద్దరూ కలిసి స్టెప్పేస్తే ఎలా ఉంటుందో ఊహించుకోండి.. ఆహా నుంచి రాబోతున్న అతిపెద్ద ప్రాజెక్ట్ కోసం వెయిట్ చేయండి అంటూ ట్వీట్ చేసింది ఆహా. దీంతో ఈ ప్రాజెక్ట్ పై అభిమానులలో మరింత ఆసక్తి నెలకొంది.

సుశాంత్ మూడో వర్ధంతి..
అరుదైన వీడియో షేర్ చేసిన మాజీ లవర్ రియా..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 14: మూడో వర్ధంతి సందర్భంగా బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్‌ను అతని ఫ్యాన్స్ స్మరించుకుంటున్నారు. 2020 జూన్ 14న సుశాంత్ సింగ్ ముంబై బాంద్రాలోని తన నివాసంలో బలవన్మరణానికి పాల్పడ్డారు. సుశాంత్ ఆత్మహత్యకు పాల్పడేనాటికి అతను రియా చక్రవర్తితో డేటింగ్‌లో ఉన్నట్లు ప్రచారం జరిగింది. సుశాంత్ మరణవార్త అప్పట్లో దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మూడో వర్ధంతి సందర్భంగా సుశాంత్ మాజీ ప్రియురాలు రియా చక్రవర్తి ఓ అరుదైన వీడియోను షేర్ చేశారు. ఈ వీడియోలో సుశాంత్, రియా చక్రవర్తి ఇద్దరూ సన్నిహితంగా ఉన్నారు. ఎక్కడో వెకేషన్‌లో వారిద్దరూ పర్యటించినప్పుడు ఈ వీడియో తీసినట్లు తెలుస్తోంది.

యూట్యూబ్ షేక్ చేస్తోన్న
బాలయ్య భగవంత్ కేసరి టీజర్...

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 14: నటసింహం నందమూరి బాలకృష్ణ నటిస్తోన్న లేటెస్ట్ మూవీ భగవంత్ కేసరి. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే భగవంత్ కేసరి.. తన తడాఖా ఏంటో చూపించారు. చిన్న టీజర్‌తోనే.. దద్దరిల్లిపోయే రేంజ్ ఇంపాక్ట్ క్రియేట్ చేశారు. యూట్యూబ్‌లో రికార్డ్ వ్యూస్ రాబట్టుకోవడమే కాదు.. సోషల్ మీడియా ప్లాట్ ఫాంలన్నింటిలో.. రీసౌండ్ చేస్తున్నారు. వెవ్‌రీ వేర్ స్టిల్ ట్రెండ్ అవుతున్నారు. అనౌన్స్ మెంట్ దగ్గర నుంచి.. హై ఎక్సపెక్టేషన్స్ పెంచేసిన అనిల్ రావిపూడి బాలయ్య కాంబో నుంచి.. బాబు బర్త్ డే సందర్భంగా రిలీజ్ అయిన టీజర్ ఇప్పటికీ సెన్సేషన్ క్రియేట్ చేస్తూనే ఉంది. బాలయ్య పవర్ ఫుల్ డైలాగ్స్‌కు తోడు.. తమన్ బీజీఎమ్ అంతటా అరాచకం సృష్టిస్తోంది. అప్పుడే సినిమాపై అంచనాలను పెంచడంతో పాటు.. స్టోరీ.. అందులో బాలయ్య క్యారెక్టర్ ఏంటనే క్యూరియాసిటీ అందర్లో పెరిగేలా చేసింది.ఇక వన్ మినెట్ 25 సెకండ్స్ నిడివి ఉన్న.. భగవంత్ కేసరి పవర్ ఫుల్ టీజర్.. తాజాగా యూట్యూబ్లో 16 మిలియన్ వ్యూస్ వచ్చేలా చేసుకుంది. రిలీజ్ అయిన మూడు రోజులవుతున్నా.. యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతూనే ఉంది. ఇప్పుడిదే.. బాలయ్య ఫ్యాన్స్‌ను ఖుష్ అయ్యేలా చేస్తోంది. ఇక ఈ సినిమాలో కాజల్ హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే శ్రీలీల ఈ సినిమా కీలక పాత్రలో నటిస్తోంది.

భారీ ధరకు ఆదిపురుష్ ఓటీటీ రైట్స్..

స్ట్రీమింగ్ ఎప్పుడు..? ఎక్కడంటే..?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 14:
రీజనల్ టూ.. పాన్ ఇండియన్ రేంజ్ కు ఎదిగిన రెబల్ స్టార్ ప్రభాస్.. ఏ హీరోకు సాధ్యం కాని రేంజ్లో.. పరిగెడుతున్నారు. ఓ పక్క పాన్ ఇండియన్ సినిమాలు మాత్రమే సైన్ చేస్తూ.. మరో పక్క ఆ సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్‌లతో.. అందర్నీ షాకయ్యేలా చేస్తున్నారు. తెలుగు గడ్డపై ఏకంగా నెంబర్ 1 ప్రీ రిలీజ్ బిజినెస్ హీరోగా అవతరించేశారు మన ప్రభాస్. ఇప్పటికే ఆదిపురుష్ సినిమాతో అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్నారు డార్లింగ్. ఓం రౌత్ దర్శకత్వం వహిస్తున్న ఆదిపురుష్ సినిమా పై అంచనాలు ఇప్పటికే ఆకాశాన్ని తాకే రేంజ్ లో ఉన్నాయి. రాముడిగా ప్రభాస్ ను చూసేందుకు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్. ఇక ఈ సినిమాలో సీతగా బాలీవుడ్ బ్యూటీ కృతిసనన్ నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా ప్రీరిలీజ్ బిజినెస్ భారీగా జరుగుతోంది. సెలబ్రెటీలు కూడా ఆదిపురుష్ మూవీ టికెట్స్ వేలల్లో కొంటున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో చిత్రయూనిట్ బిజీ బిజీగా ఉంది. జూన్ 16న భారీ స్థాయిలో ప్రపంచ వ్యాప్తంగా ఆదిపురుష్ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఈ సినిమా ఓటీటీ రైట్స్ కూడా భారీ ధరకు అమ్ముడయ్యాయని తెలుస్తోంది.

ఆదిపురుష్ సినిమా ఓటీటీ రైట్స్ కోసం బడా సంస్థలు పోటీపడ్డాయని తెలుస్తోంది. అయితే అత్యంత ధరకు అమెజాన్ ప్రైమ్ వీడియో ఆదిపురుష్ డిజిటల్ రైట్స్ ను కొనుగోలు చేసిందట. ఇక సినిమా విడుదలైన ఎనిమిది వారాల తర్వాత ఓటీటీలో రిలీజ్ కానుంది ఆదిపురుష్. ఇందుకు సంబంధించిన వార్తలు ఇప్పుడు ఫిలిం సర్కిల్స్ లో తెగ చక్కర్లు కొడుతున్నాయి. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాలంటే అఫీషియల్ అనౌన్స్ మెంట్ వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838